# కొత్త ప్రభుత్వానికి సహకరిద్దాం..

### ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**యదార్థవాది, హైదరాబాద్, 4 డిసెంబర్** : తెలంగాణ కొత్త ప్రభుత్వానికి సహకరిద్దామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలు ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గెలిచిన ఎమ్మెల్యేలను కేసీఆర్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల ఫలితాలపై సమీక్షించారు. ప్రజా తీర్పును ప్రతీ ఒక్కరూ గౌరవించి, ప్రజాసేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిద్దామని, ఏమి జరుగుతుందో వేచి చూద్దామని సూచించారు. రాజ్యాంగబద్దంగా జనవరి 16 వరకు మన ప్రభుత్వం కొనసాగే అవకాశం ఉన్నా ప్రజాతీర్పునకు అనుగుణంగా హుందా వ్యవహరించి

మిగతా 4లో

# రేవంత్‌కే పట్టం!



- ఎల్లుండి ఉదయం టీ-సీఎంగా ప్రమాణ స్వీకారం
- అదేరోజు పూర్తి స్థాయి మంత్రివర్గమూ ప్రమాణం
- నేడు, రేపు మంచిరోజులు కాకపోవడంతో ఈ నిర్ణయం
- ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయం తీసుకున్న పరిశీలకులు
- రేవంత్‌రెడ్డికి మద్దతు తెలిపిన మెజారిటీ ఎమ్మెల్యేలు!
- నిర్ణయాధికారాన్ని ఖర్గేకు అప్పగిస్తూ ఏకగ్రీవ తీర్మానం
- ఢిల్లీకి ఏఐసీసీ పరిశీలకుల పయనం.. నేడు ప్రకటన

**యదార్థవాది, హైదరాబాద్, 4 డిసెంబర్** : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రిగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 7న ఉదయం 10 గంటలకు రాజ్‌భవన్‌లో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. మంగళ, బుధవారాలు మంచిరోజులు కాకపోవడంతో 7న ఆయన ప్రమాణ స్వీకారం పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అదేరోజు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. ప్రజాకర్షణ, టీపీసీసీ అధ్యక్షుడిగా పనితీరు ఆధారంగానే ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరును అధిష్ఠానం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. సీఎల్పీ నేత, ముఖ్యమంత్రి ఎంపిక ప్రక్రియలో భాగంగా కొత్తగా ఎన్నికైన 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సోమవారం ఓ హోటల్‌లో ఏఐసీసీ పరిశీలకులు డీకే శివకుమార్, మురళీధరన్, దీపాదాస్ మున్షీ, అజేయ్‌కుమార్, జార్జ్ సమావేశమయ్యారు. తొలుత కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు, సహకరించిన అధిష్ఠానం పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది.

అనంతరం సీఎల్పీ నేతను నిర్ణయించే అధికారాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అప్పగిస్తూ తీర్మానాన్ని సీఎల్పీ సమావేశం ఆమోదించింది. ఈ తీర్మానాన్ని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ సీఎల్పీ

మిగతా 3లో

# మిజోరంలో జడ్‌పీఎం గెలుపు

- మిజోరంలో ప్రతిపక్ష జడ్‌పీఎం గెలుపు
- అధికార పార్టీ ఎంఎన్ఎఫ్‌కు ఓటర్ల ఝలక్
- పరాజయం పాలైన ముఖ్యమంత్రి జోరంతంగా
- నూతన సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న లాల్‌దుహోమా



**ఐజ్వాల్, డిసెంబరు 4:** మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పీఎం) పార్టీ ఘన విజయం సాధించింది. 40 స్థానాలున్న అసెంబ్లీలో జడ్‌పీఎం 27 సీట్లు గెలుపొందింది. అధికార పార్టీ మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) కేవలం 10 సీట్లు మాత్రమే గెలుపొందింది. ముఖ్యమంత్రి జోరంతంగా సైతం తన నియోజకవర్గం ఐజ్వాల్ ఈస్ట్‌లో

మిగతా 4లో

# చెన్నై జలదిగ్బంధం



**యదార్థవాది, చెన్నై, 4 డిసెంబర్** : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తమిళనాడు రాజధాని చెన్నై నగరం అతలాకుతలమైపోయింది. సోమవారం రాత్రి వరకు నిరాటంకంగా వర్షం కురవడంతోపాటు, ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు కూడా వస్తుండటంతో చెన్నై పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఎటు చూసినా నదుల్లా ప్రవహిస్తున్న కాలువలు, చెరువుల్లా మారిన వీధులతో జనజీవనం స్తంభించిపోయింది. టీనగర్, కోడంబాకం, లింగంబాకం,

మిగతా 3లో

# ఓటమిపై సమీక్షిస్తున్నాం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**యదార్థవాది, హైదరాబాద్, 4 డిసెంబర్** : గత ఎన్నికల తో పోలిస్తే కాంగ్రెస్‌కు పెరిగిన ఓట్ల కన్నా ఎక్కువ శాతం ఓట్లు బీజేపీ పొందిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఫలితాలను సమీక్షించుకుని మంచి పలితాలు సాధించేందుకు కృషి చేయబోతున్నాం. కార్యకర్తలు నిరాశ నిస్పృహలులోనూ కాకుండా ముందుకు వెళ్ళాలని కోరుతుకుంటున్ననని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ల డబ్బు మద్యాని ఎదుర్కొని కార్యకర్త లు పార్టీ కోసం పని చేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ లో బీజేపీ భారీ మెజారిటీతో విజయం సాధించింది, కాంగ్రెస్‌కి

మిగతా 5లో

# తెలంగాణలో మూడో శాసనసభ ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ

### గవర్నర్ తమిళిసైని కలిసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**యదార్థవాది, హైదరాబాద్, 4 డిసెంబర్** : తెలంగాణలో కొత్త శాసనసభను ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ అయ్యింది. గవర్నర్ తమిళిసైకు

మిగతా 5లో

# 27న సింగరేణి ఎన్నికలు



**యదార్థవాది, మంచిర్యాల, 4 డిసెంబర్** : ప్రభు త్వ రంగ సంస్థ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. అసెం బ్లీ ఎన్నికలు ఉన్నందున గుర్తింపు ఎన్నికలు వాయి దా వేయాలని సింగరేణి యాజమాన్యం హైకోర్టులో పిటిషన్ వేసింది. పిటిషన్‌ను పరిగణ లోనికి తీసుకున్న హైకోర్టు యాజమాన్యం విజ్ఞప్తి మేరకు డిసెంబర్ 27న గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు గుర్తింపు సంఘంగా బాధ్యతలు

మిగతా 2లో

# కమ్ముకొస్తున్న కమలం..

- జెండా పాతిన కాంగ్రెస్ కారుకు కష్టకాలమే
- బీఆర్ఎస్‌కు పెనుసవాల్‌గా లోక్‌సభ ఎన్నికలు
- సిటింగ్ స్థానాలను నిలబెట్టుకోవడమూ కష్టమే
- ఒకేసారి బీజేపీ, కాంగ్రెస్‌లను ఢీకొట్టాల్సిన స్థితి
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మోదీ కరిష్మా తోడు
- బీజేపీ జోరును తట్టుకుంటేనే కారుకు మనుగడ




**యదార్థవాది, హైదరాబాద్, 4 డిసెంబర్** : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొన్న బీఆర్ఎస్‌కు మరో గండం ముంచుకొస్తోంది! గెలిచి జెండా పాతిన కాంగ్రెస్‌తో.. ఓట్ల శాతాన్ని భారీగా పెంచుకుని నానాటికీ మరింత పుంజుకుంటున్న బీజేపీతో.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏకకాలంలో పోరాడాల్సిన పరిస్థితి బీఆర్ఎస్‌కు ఏర్పడబోతోంది! సార్వత్రిక ఎన్నికలు, ఆ తర్వాత జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు ఆ పార్టీకి పెను సవాల్‌గా మారనున్నాయి. బీజేపీ తన బలాన్ని ఇలాగే పెంచుకుంటే.. 2028 అసెంబ్లీ ఎన్నికల నాటికి తన ప్రాబల్యాన్ని కాపాడుకోవడం కూడా గులాబీ పార్టీకి సమస్యగానే పరిణమిస్తుందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇందుకు గణాంకాలను రుజువుగా చూపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా 111 స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపిన భాజపా తన ఓటు

మిగతా 2లో

# అప్రమత్తంగా వుండాలి

- ప్రాణనష్టం జరగడానికి వీలు లేదు
- అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలి
- సీఎం జగన్ మోహన్ రెడ్డి




**యదార్థవాది, అమరావతి, 4 డిసెంబర్** : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సోమవరం తుఫాను ప్రభావిత 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అధికారులు తుపాను నేపథ్యంలో చేపడుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటివరకు సుమారు 1 లక్ష టన్నుల ధాన్యాం సేకరణ. మరో 6.50 లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెపారు. సీఎం మాట్లాడుతూ తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ ఈ 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి. హుద్ హుద్ లాంటి పెద్ద తుఫానులను కూడా మన రాష్ట్రం

మిగతా 6లో

# కమ్ముకొస్తున్న కమలం..

(మొదటి పేజీ తరువాయి భాగం)

శాతాన్ని భారీగా (13.9 శాతానికి) పెంచుకుని ఎనిమిది స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపి పార్టీని యవనాశ్వంలా పరుగులెత్తించిన బండి సంజయ్‌ను ఎన్నికల ముందు హఠాత్తుగా తప్పించి.. రాష్ట్ర పార్టీ పగ్గాలు కిషన్ రెడ్డికి అప్పజెప్పినా కూడా ఆ పార్టీ 20 వేల నుంచి లక్షకు పైగా (10 నుంచి 54%) ఓట్లు సాధించిన నియోజకవర్గాలు 58 ఉన్నాయంటే.. రాష్ట్రప్రజలపై బీజేపీ వేసిన ముద్ర ఎంత బలమైనదో అర్థం చేసుకోవచ్చు.

అలాగే 10 వేల నుంచి 20 వేల మధ్య ఓట్లు సాధించిన సీట్లు 25కు పైగా.. 10-15 శాతం కంటే ఎక్కువ ఓట్లు సాధించిన నియోజకవర్గాలు 10కి పైగా.. 15-25% ఓట్లు సాధించిన సీట్లు 25 దాకా ఉన్నాయి. ఇదే క్రమంలో ఆ పార్టీ మరింత సీరియస్‌గా దృష్టి పెట్టి తన బలాన్ని మరింతగా పెంచుకుంటే.. అది భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రాబల్యాన్ని, కాంగ్రెస్ విజయావకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. కమలనాథుల ఈ జోరును తట్టుకుని నిలబడితే తప్ప బీఆర్ఎస్‌కు భవిష్యత్తులో మనుగడ కష్టమే అని ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్‌కే కాదు.. తన జోరుతో ఈ ఎన్నికల్లో పలు చోట్ల కాంగ్రెస్ గెలుపు అవకాశాలకు సైతం బీజేపీ గండికొట్టింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సుమారు 28 స్థానాలుండగా.. వాటిలో ఒక్కచోట కూడా కాంగ్రెస్ గెలవకుండా బీజేపీ అడ్డుకోగలిగింది. త్రిముఖ పోరులో సుమారు 50కిపైగా నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇచ్చింది.

### ఇదీ లెక్క..

బీఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతం తొమ్మిది సిటింగ్ ఎంపీ స్థానాలున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన ఆ పార్టీ.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ 9 స్థానాలనూ నిలబెట్టుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. ఎందుకంటే.. తాజా ఎన్నికల్లో ఆ సిటింగ్ స్థానాల్లోని మూడు సీట్ల పరిధిలో మాత్రమే బీఆర్ఎస్ ఆధిక్యాన్ని ప్రదర్శించగలిగింది. పైగా.. లోక్‌సభ ఎన్నికల ఎజెండా వేరుగా ఉంటుంది. బీజేపీకి మోదీ కరిష్మా తోడవుతుంది. ఫలితంగా.. ఆ మూడు స్థానాల్లో విజయం సాధించడమూ కారు పార్టీకి కష్టంగా మారే ప్రమాదం ఉంది. గణాంకాలను పరిశీలిస్తే.. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో 2019లో బీఆర్ఎస్ 9 స్థానాల్లో గెలుపొందగా.. బీజేపీ 4, కాంగ్రెస్ 3 చోట్ల, ఎంఐఎం ఒక స్థానంలో విజయం సాధించాయి. తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను లోక్‌సభ నియోజకవర్గాల వారీగా చూస్తే.. కాంగ్రెస్ 10 లోక్‌సభ స్థానాల పరిధిలోని అసెంబ్లీ సీట్లలో భారీ మెజారిటీ సాధించింది. ఇందులో పెద్దపల్లి, కరీంనగర్, జహీరాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, నల్గొండ, భువనగిరి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం ఉన్నాయి. వీటిలో భువనగిరి, నల్గొండ కాంగ్రెస్ సిటింగ్ స్థానాలు కాగా.. ఇప్పుడు అధికారంలోకి రావడం వల్ల మిగతా 8 చోట్లా కాంగ్రెస్‌కు విజయవకాశాలు మెరుగవుతాయి.

# మల్లికార్జున స్వామి ఆలయంలో ఏకాదశి రుద్రాభిషేకాలు..



యదార్థవాది, అన్నపురెడ్డిపల్లి - 4, డిసెంబర్ : మండల కేంద్రం అన్నపురెడ్డిపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో విశిష్ట ఏకాదశి సోమవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అభిషేకాలు గోత్రనామార్చిన క్రతువులను వేదమంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు. పూజలు అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ అన్నదాన కార్యక్రమంలో బుర్గంపాడు గ్రామస్తులు జక్క కార్తీక్, చాపరాలపల్లి గ్రామస్తులు అడుసుమల్ల బాలకృష్ణ, విశ్వభారతి దంపతుల తోపాటు అబ్బుగూడెం గ్రామస్తులు వడ్డే బోయిన చెన్నారావు, రమాదేవి దంపతులు అన్న ప్రసాద సేవను నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమాల్లో భక్తులు బాణావతు భీముడు, నాగారాజు, సుదూరప్రాత నుంచి కూడా భక్తులు అన్నదాన సేవల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారని ఆలయ మేనేజర్ వెల్లడించారు.

# ఆర్యవైశ్యులంటే కులం కాదు.. ఒక కుటుంబం...

- రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి వెంకటేష్
- అంతా కలిసి ఉండి సమస్యలు తీర్చుకోవాలి..



యదార్థవాది, కర్నూలు, 4 డిసెంబర్ : ఆర్యవైశ్యులంటే ఒక కులం కాదని.. ఒక కుటుంబం అని రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి వెంకటేష్ అన్నారు. ఆదివారం నగర శివారులోని గాయత్రీ గోశాలలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం.. కార్తీక మాస వనభోజన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.జి వెంకటేష్ తో పాటు టి.జి భరత్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జి వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరినీ ఒక చోట చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. కార్తీక మాసంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. దేశంలో ఆర్యవైశ్యులకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. మనమంతా కలిసి ఉంటే ఎలాంటి కష్టాలు వచ్చినా పరిష్కరించుకోవచ్చన్నారు. రాబోయే రోజుల్లో ఆర్యవైశ్యుల నాయకత్వాన్ని బలపర్చుకోవడం చాలా ముఖ్యమన్నారు. అప్పుడే అభివృద్ధితో పాటు తగిన గౌరవం ఉంటుందన్నారు. మన కుటుంబంలో ఏమైనా ఇబ్బందులుంటే సర్దుకుపోవాలన్నారు.

అనంతరం టి.డి.పి ఇంచార్జి టి.జి భరత్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఎంతో పవిత్రమైన గోశాలలో కార్తీన వన భోజనం కార్యక్రమం జరగడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని గోసేవ చేసేలా ప్రోత్సహించాలని కోరారు. 850 పైన గోవులు ఉండే ఈ గోశాల రాష్ట్రంలోనే పేరొందిందన్నారు. ఇక ఇలాంటి గొప్ప వేదికలో మీ అందరి దీవెనలు తాను కోరుకుంటున్నట్లు భరత్ ఆర్యవైశ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్యవైశ్యులకంటూ ఒక గుర్తింపు కావాలంటే మనఐక్యత చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అప్పుడే ఏ ప్రభుత్వమైనా, ఏ రాజకీయ పార్టీ అయినా మనకు తగిన గౌరవం ఇస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికలను టార్గెట్ చేసి ఆర్యవైశ్యుల్లో దాదాపు 20 శాతం ఓట్లు తొలగించినట్లు చెప్పారు. ఇక వచ్చే ఎన్నికల్లో ఆర్యవైశ్యులందరూ ఆలోచించి మంచి చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. ప్రజలకు మంచి చేసేది ఎవరో తెలుసుకోవాలన్నారు. ఓటు వేసే ఒక్క రోజు కష్టపడితే.. ఐదేళ్లు సంతోషంగా తాను చూసుకుంటానని చెప్పారు. ఇండస్ట్రీస్ తీసుకొచ్చే కెపాసిటీ తనకు ఉందని.. ఇక్కడకు కంపెనీలు వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా వస్తాయని వివరించారు. తాను గెలిస్తే ఒక వ్యక్తికి లాభం రాదని.. మొత్తం కర్నూలు బాగుపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు నిర్వహించిన సాంస్రుతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. లలితా పీఠం సుబ్బుస్వామి ఆధ్వర్యంలో శివపార్వతులకు సప్త హారతుల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం లక్కిడిప్ నిర్వహించి అందులో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల పెద్దలు, ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధా...పార్టీయా..!

## మాజీ మంత్రి హరీష్ రావు మదిలో ఏముందో.?



**యదార్థవాది, సిద్దిపేట 4, డిసెంబర్:**

అధికారంలో ఉన్నందున ఇంతకుముందు ఎమ్మెల్యే హరీష్ రావు నేతృత్వంలో సిద్దిపేట శరవేగంగా అభివృద్ధి చెందింది. ఈ విషయాన్ని ఏ చిన్న బాలుడిని అడిగిన ఇదే విషయం చెబుతారు. రాష్ట్రంలోనే ఏ ఏ నియోజకవర్గము కూడా అభివృద్ధి చెందనంతగా సిద్దిపేట ఎంతగానో అభివృద్ధి చెందింది. ఇది ఒకరకంగా రికార్డు స్థాయిలోనేనని భావించవచ్చు. అంతటి స్థాయిలో సిద్దిపేట అభివృద్ధి చెందడాన్ని ప్రత్యక్షంగా చూసిన ప్రజలు ఇప్పుడు కూడా ఆ స్థాయిలో అభివృద్ధి నీహా సహజంగా కోరుకుంటారు. హాఅయితే ఆస్థాయిలో అభివృద్ధిహా చెందుతుందా అనే విషయంలో మీమాంసలో పడ్డారు.రాష్ట్రంలో రాజకీయాలుఅనున్యయంగా మారిపోయాయి..నిన్నమొన్నటి వరకు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం హవా కొనసాగుతుండగా హించని చుక్క ఎదురైంది టిఆర్ఎస్ పార్టీ కాస్త కుప్పకూలి కాంగ్రెస్‌చేతికి అధికారాలు అప్పగించింది. ఈనేపథ్యంలో రాష్ట్రంలో చోటు చేసుకున్నఅనూహ్య రాజకీయ ఫలితాలు నేపథ్యంలో మంత్రిగా ఉన్న హరీష్ రావు తన మంత్రి పదవిని కోల్పోవాల్సి వచ్చింది. పభుత్వం మారడం అలాగే హరీష్ రావు ఎమ్మెల్యే గానే ఉండాల్సి వస్తున్న నేపథ్యంలో అభివృద్ధి ఏ మేరకు ఉంటుందోనని ప్రజలు సంక్షేమలో పడ్డారు. ఈనేవథ్యంలో సిద్దిపేట అభివృద్ధిని కాంక్షించి హరీష్ రావు ఒకవేళ అధికార కాంగ్రెస్ పార్టీలోకి మారుతి బాగుండని ఇక్కడ ప్రజలు అనుకుంటున్నారు. కానీ మొదటి నుండి తాను టిఆర్ఎస్ లోనే కొనసాగుతానని పలుమార్లు ప్రకటించిన విషయం తెలిసిందే.అయితే హరీష్ రావు పార్టీ మారుతారా లేదా అన్న విషయం పక్కన పెడితే సిద్దిపేట అభివృద్ధి మాత్రం ఇంతకుముందుజరిగినట్లుగా జరిగే అవకాశాలు తక్కువనే ఉండొచ్చు ఒకవేళ హరీష్ రావుఅధికార కాంగ్రెస్ పార్టీలోకి దూకితే మాత్రం సిద్దిపేట అభివృద్ధికి ఎలాంటి డొక్కా ఉండదు అని పలువురు చర్చించుకుంటున్నారు.కాగా హైదరాబాదుటిఆర్ఎస్‌భవన్ లో సోమవారం టిఆర్ఎస్ పార్టీహా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో హరీష్ రావు కనిపించకపోవడంతో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు పలు రకాలుగా ఊహాగానాలు చేస్తున్నారు. హరీష్ రావు సిద్దిపేట అభివృద్ధి కోసం పాటుపడతారా అని కూడా ఆలోచిస్తున్నారు. ఏదేమైనా హరీష్ రావుహాముసుపటిలా సిద్దిపేట అభివృద్ధి జరిగేలా సరేన నిర్ణయం తీసుకోవాలని ఆశిస్తున్నారు..

# తెలంగాణ న్యూ సీఎం కాన్వాయ్ రెడీ



యదార్థవాది, హైదరాబాద్, 4 డిసెంబర్ :2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచి అధికారాన్ని కైవసం చేసుకుంది. తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి కాన్వాయ్‌ని రాష్ట్ర పోలీస్ శాఖ సిద్ధం చేసింది. ఆరు ఇన్నోవా వాహనాలను సీఎం ప్రోటోకాల్ అధికారులు రాజ్‌భవన్ వద్ద సిద్ధం చేశారు. ఇవి తెలుపు రంగులో దగ దగ మెరిసి పోతున్నాయి.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో పర్యటించిన టిడిపి నేత మాతంగి కృష్ణ



యదార్థవాది, నెల్లూరు, 4 డిసెంబర్ : గత 2 రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తూ ఉండడంతో బుజబుజ నెల్లూరు 25వ డివిజన్ తలపగిరి కాలనీ మరియు ఆర్టీసీ కాలనీ ప్రాంతం మొత్తం జల దిగ్బంధంలో చిక్కుకోవడం జరిగింది.ఈ మిచాంగ్ తుఫాన్ ప్రభావం చాలా తీవ్రంగా ఉన్నందువలన ఆయా ప్రాంతంలో నివసించే ప్రజలను పలకరిస్తూ ఎటువంటి సహాయం కావాలన్నా నా ఫోన్ నెంబర్కు ఫోన్ చేయవలసిందిగా కోరడమైనది.అలాగే ఆర్టీసీ కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో అక్కడ పరిస్థితి చూసి ఆర్టీసీ కాలనీ మరియు తలపగిరి కాలనీలో నివసిస్తున్న వృద్ధులకు, చిన్నపిల్లలకు పాల ప్యాకెట్లు, బిస్కెట్లు, అందజేసి ఏప్పుడు ఏ అవసరం వచ్చినా నాకు ఫోన్ చేయండి.నేను వెంటనే మీకు సహాయం చేస్తాను అని ధైర్యం చెప్పడం జరిగింది.అలాగే ఎప్పుడు వర్షం వచ్చినా ఈ ఆర్టీసీ కాలనీ తలపగిరి కాలనీ పరిస్థితి ఇలాగే ఉండడం గత 30 సంవత్సరాల నుంచి మేము చూస్తున్నామని ప్రజలు మాతంగి కృష్ణ వద్ద వాపోయారు.ఈ సందర్భంగా 25వ డివిజన్ ఇన్చార్జ్ మాతంగి కృష్ణ మాట్లాడుతూ అందుకు మాతంగి కృష్ణ జిల్లా కలెక్టర్ ని మరియు మున్సిపల్ కమిషనర్ నీ కలిసి నేషనల్ హైవే అనుకొని చెరువు ఉంది నీళ్లు పోవుటకు తూములు చిన్నవిగా ఉండడంతో ఈ సమస్య ప్రతిసారి ఏర్పడుతుంది, తూములు పెద్దవిగా చేయవలసిందిగా కోరుతామని చెప్పడం జరిగింది.మరియు నేషనల్ అథారిటీ పీడీ ఆఫీస్ వద్దకు వెళ్లాలని దీనికి పరిష్కారం చూడవలసిందిగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి దీనికి శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది.పై కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోటుపల్లి బాలకృష్ణ యాదవ్, 25వ డివిజన్ అధ్యక్షులు షేక్ కాజా మొహిద్దిన్ ,నెల్లూరు రూరల్ ఐటీడీపి ఆరు ముళ్ళ సురేంద్ర ,షేక్. మునీర్ సుబ్బు, నాగరాజు ,ప్రసాద్. సిసింద్రీ ,రవిచంద్ర తదితర నాయకులు, కార్యకర్తలు కలిసి సహాయ చర్యల్లో పాల్గొన్నారు.

# 27న సింగరేణి ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి భాగం)

నిర్వహించిన టీబీజీకేఎస్ కాలపరిమితి ముగిసి దాదాపు నాలుగేళ్ళు కావస్తుండటంతో ఎన్నికల నిర్వహణ అనివార్యమైంది. సింగరేణి సంస్థలో 1990 నుంచి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారం భం కాగా ప్రతీ రెండేళ్ళకోసారి ఎన్నికల నిర్వహణ జరిగేది. 1998, 2000ల వరకు జరిగిన ఎన్నికలకు కూడా కాల పరిమితి రెండు సంవత్సరాలు ఉండేది. 2003లో తొలిసారిగా గుర్తింపు సంఘం కాల పరి మితి నాలుగేళ్ళకు పెంచగా 2017 వరకు కూడా అదే పద్ధతిలో ఎన్నికల నిర్వహణ సాగింది. అయితే చివరిసారిగా 2017 అక్టోబర్ 5న జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాలపరిమితి తిరిగి రెండు సంవత్సరాలకు కుదించారు.

### కాలపరిమితి ముగియడంతో...

ప్రస్తుతం ఉన్న గుర్తింపు సంఘం నాలుగేళ్ళ క్రితమే కాలపరిమితి ముగియడంతో 7వ దఫా ఎన్నికల నిర్వహణకు కార్మిక సంఘాలు పట్టుబడు తున్నాయి. బీఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్న తెలం గాణ బొగ్గగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) 2017 అక్టోబర్ 5వ తేదీన జరిగిన ఎన్నికల్లో సింగరేణి గుర్తింపు సంఘంగా ఎన్నికైంది. రెండేళ్ల కాలపరిమి తితో బాధ్యతలు చేపట్టిన టీబీజీకేఎస్ కాలపరిమితి పూర్తయి మరో నాలుగేళ్లు అదనంగా గడిచింది. ఇం తకాలం సింగరేణిలో టీబీజీకేఎస్‌కు ఉన్న అధికా రాల కారణంగా ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం జాప్యం చేస్తూ వస్తోంది. కార్మికుల సమస్యల పట్ల వివక్ష, అధికారులను గుప్పిట్లో పెట్టుకున్నారన్న ఆరోపణలు మూటగట్టుకున్న నేపథ్యంలో ఎన్నికలకు వెళితే టీబీజీకేఎస్‌కు నష్టం తప్ప లాభం ఉండదనే భావనతో ఇంతకాలం వాయిదా వేసినట్లు ప్రచారం జరుగుతోంది.

### ఎన్నికల షెడ్యూల్ ఇలా...

సింగరేణి గుర్తింపు ఎన్నికలకు సంబంధించి సెప్టెంబరు 22న నోటిఫికేషన్ విడుదల చేయగా, అక్టోబర్ 7న వివిధ సంఘాల నేతల నుంచి నామి నేషన్లు స్వీకరించారు. 9న అర్హతగల వారి తుది జాబితా విడుదల చేశారు. అలాగే 10న సంఘాలకు గుర్తులు కేటాయించగా, ఈ నెల 27న ఎన్నికలు నిర్వహిస్తారు. తిరిగి అదే రోజు ఓట్లు లెక్కించడం ద్వారా గుర్తింపు సంఘాన్ని అధికారికంగా ప్రకటి స్తారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో సోమవారం హైదరాబాద్‌లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు జాబితాను అందజేశారు. ఈ నెల 6న అభ్యంతరాలు తెలపాల్సి ఉండగా, 7న జాబితాపై రిటర్నింగ్ అధికారి నిర్ణయం తీసుకోనున్నారు. 8న యాజమాన్యం తుది ఓటర్ జాబితాను ప్రదర్శిం చనుంది.

# జిల్లాలోనే కనకయ్యది భారీ మెజారిటీ...

### టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ విజయోత్సవాలు



యదార్థవాది, టేకులపల్లి - 4, డిసెంబర్ : ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టేకులపల్లి మండలానికి చెందిన కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి జిల్లాలోని అత్యంత భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నికల కౌంటింగ్ లెక్కింపులు ఆదివారం జరిగిన నేపథ్యంలో కోరం కనకయ్య టిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే హరిప్రియ పై 55 వేల 7 వందల పై చిలుకు కోట్ల మెజార్టీతో భారీ విజయం సాధించారు. ఇంత మెజారిటీ వస్తుందని రాజకీయ విశ్లేషకులు కూడా అంచనాలు వేయలేకపోయారు. హరిప్రియ కూడా ఇదే మండలానికి చెందిన వారు కావడం గమనార్హం. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి కనకయ్య పై గెలిచారు. కొన్ని నెలలకే అధికారం టిఆర్ఎస్ పార్టీలో హరిప్రియ చేరిపోయారు. కానీ ఆమెతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఓటర్లు చేరలేదని ఈ ఎన్నికలు రుజువు చేశాయి. పైగా టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత వ్యతిరేకత హరిప్రియ పై కూడా పడినట్టు ఎన్నికలు సాక్షిస్తున్నాయి. నిజానికి ఇల్లందు నియోజకవర్గంలో హరిప్రియ వందల కోట్లు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. అయినప్పటికీ కనకయ్య చేతిలో ఆమె తోపాటు ఆ వర్గానికి జీర్ణించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఆమెతో తిరిగిన కార్యకర్తలు కూడా పరోక్షంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారా... అనే సందేహాలు కలుగుతున్నాయి. ఈ పరిణామంపై హరిప్రియ వర్గం సమీక్ష చేసుకుంటుంది. ఇదే క్రమంలో ఊహించిన దానికంటే



ఎన్నో రెట్ల ఆదిత్యం కనకయ్యకు లభించడంతో ఈ వర్గంలో ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. వర్గంలో ఎంత భారీ స్థాయి విజయం సాధించిన పెట్టినందుకు రుణం తీర్చుకుంటానని కనకయ్య ఈ సందర్భంగా వెల్లడించడం గమనార్హం. జిల్లాలోనే అత్యంత భారీ మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యేగా కనకయ్యచరిత్ర రచించారు. ఏ పార్టీ ఎమ్మెల్యే కూడా ఏ స్థాయి మెజార్టీ సాధించకపోవడం గమనార్హం. అందుకే కనకయ్య విజయం అందర్నీ ఆకట్టుకుంది. మాజీ ఎంపీ, కాంగ్రెస్ రాష్ట్ర నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా ఉన్న కనకయ్య కు రాష్ట్ర పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని భావిస్తున్నారు. కనకయ్య భారీ విజయాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలో పెద్ద ఎత్తున ఎక్కడికక్కడ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించటం జరిగింది. నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఎన్నడు మరిచిపోలేని విజయాన్ని ఇచ్చిన నియోజకవర్గ ప్రజలకు తాను రుణపడి ఉంటానని ఆ మేరకు అభివృద్ధి చేసి చూపిస్తానని ఈ సందర్భంగా కనకయ్య వెల్లడించారు.

# పాయం విజయం నియోజకవర్గ ప్రజలందరిది

సతీష్ గౌడ్



యదార్థవాది, ఆళ్లపల్లి, 4 డిసెంబర్ : రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీ ఘన విజయం తోపాటు పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు భారీ మెజా రిటీతో ఎమ్మెల్యే గా నెగ్గడంతో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్వీట్లు పంచుకొని విజయోత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్త వగలబోయిన సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాయం వెంకటేశ్వర్లు విజయం నియోజకవర్గ ప్రజలదేనన్నారు. రాష్ట్ర ప్రజలు 10 ఏళ్ళ ప్రజావ్యతిరేక పాలనకు ఈ ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పారని వెల్లడించారు. అదేవిధంగా పినపాక నియోజకవర్గం లో కూడా అహంకారానికి... ఆత్మగౌరానికి జరిగిన పోరాటంలో పాయం విజయ సాధించారని తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు ఆర్థిక, అంగ బలంతో పాటు అన్ని విధాలుగా ప్రజలపై ప్రయోగాలు చేశారని విమర్శించారు. ఇంత చేసినప్పటికీ కాంగ్రెస్ నుంచి పాయం సెట్టింగ్ ఎమ్మెల్యే రేగాపై 34129 వేల మెజార్టీతో గెలవడం మామూలు విషయం కాదన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ఎమ్మెల్యే పాయం పెద్దపీట వేస్తారని ఆశ భావాన్ని సతీష్ గౌడ్ వ్యక్తం చేశారు. నెల రోజులుగా పాయం విజయం కోసం నిరంతరం శ్రమించిన అన్ని వర్గాల ప్రజలకు, పార్టీ నాయకులు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి సుస్థిర పాలన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.